# కాళ్ళకింద నిచ్చెనలు

## కెప్టెన్ షేక్ మౌలాలీ

పదో తరగతి అరడజనుసార్లు తప్పిన సుబ్బారావు ఇంటిలో యిమడక వీధిన పడ్డాడు. ఏ పని చేతకాక, ఆకలికి అలమటిస్తూ దిక్కు తోచని సమయంలో "కుళాయి గుర్తుకే మీ ఓటు ముద్ర!" అంటూ ఓ గుంపు ఎదురైంది. అంతే! సుబ్బారావు వారి వెంట నడిచాడు. రోజుకు రెండు పూటలు భోజనం, కాఫీ టిఫిన్లతో పాటు కొంత కూలి కూడ గిట్టుబాటయింది.

సుబ్బారావు అదృష్టం 'బీడులో' పడిన 'ఆబోతు' లాగ అయింది. ఎలక్షను మీటింగుల్లో ఎప్పుడైనా, ఎక్కడైనా నాయకులు సమయానికి రాకపోతే తనే నాయకుడిగ చలామణి అయి, అప్పుచెప్పిన ఉపన్యాసాన్ని ధారాళంగ మైకు ముందు ఏమాత్రం బిడియం లేకుండా దంచేసేవాడు. అవినీతిని, అరాచకత్వాన్ని అణచి వేయవలసిన అవసరముందని నొక్కి చెప్పేవాడు. పంచాయితీబోర్డు సభ్యుడు నుండి మంత్రివర్యుల వర కు అతని విమర్శకు గురికాక తప్పింది కాదు.

ఎలక్షన్లు అయిపోయాయి. గొంతు చించుకొని సుబ్బారావు సంపాయించుకుంది కాస్త కరిగిపోయింది. తిరిగి వీధులే శరణ్యమయినాయి.... చదువు లేదు... ఒళ్ళు వంచి పని చేయ లేడు.. కడుపులో ప్రేవులు గొడవ పెడ్తున్నయి. ఆలోచించ సాగాడు. తనలాంటి వాళ్ళకు రాజకీయాల్లో తప్ప మరెక్కడా భవిష్యత్తు లేదని నిర్ధారించుకున్నాడు.

అలా ఆలోచిస్తూ నడుస్తుండగా తను బురదలో ఉన్నట్లు తెలుసుకొని క్రింద చూశాడు. నిజమే ... వీధికి అడ్డంగ మురికినీరు ప్రవహిస్తుంది. వెంటనే, పది రోజుల నాడు తను చేసిన ఎలక్షను ఉపన్యాసము జ్ఞప్తికి వచ్చింది –"మహాశయులారా! మా పార్టీ అధికారానికి వస్తే ఎక్కడా మట్టి లేకుండ చేస్తాం... అంటే, అన్ని వీధులలో సిమెంటు రోడ్లు వేస్తాం. మురికివాడలను నిర్మూలించి వాని స్థానంలో అందరికి ఆధునిక సౌకర్యాలతో కొత్తగా బిల్డింగులు కట్టించి యిస్తాం. అంతేకాదు... ఇంటికొక ఎ. సి. పెట్టిస్తామంటే నమ్మండి! ఈ నాడు వీధికొక నీళ్ళ కుళాయి కూడలేదు. మేము గెలిస్తే ప్రతి యింటికి ఉచితంగా నీళ్ళ పంపు బిగిస్తాం. ఇక మీదట పాల ప్యాకెట్ల కొరకు మీరు క్యూలో నిలబడవలసిన అవసరముండదు. ఉత్పత్తిని పెంచి మీ యిళ్ళకే సరాసరి పాలు వచ్చేలా చేస్తాం.... అంటే పాల గొట్టాలు ప్రతి యింటికి ఏర్పరుస్తాము. కనుక ఎవరికి కావలసినన్ని పాలు వారు పట్టుకొనవచ్చును. అంతేకాదు... పాశ్చాత్య దేశాలలో లాగ గొట్టముల ద్వారా వంటగ్యాసు సప్లయి చేస్తాం! అయితే గ్యాసుకు

ఏమీ డబ్బు చెల్లించనక్కరలేదు. ఈ విషయంలో మీకు కొంత ఆశ్చర్యం కలుగవచ్చు... గ్యాసు ప్రకృతి యిచ్చిన వరం, సహజ సిద్ధంగ లభించే సంపద. దానిని అమ్మటం నేరం! క్రొత్తగా కర్మాగారాలు నెలకొల్పి (ఏ కర్మాగారాలో ఎవరికీ తెలియదు) యింటికొక ఉద్యోగం యిస్తాం... కొన్ని దేశాల్లో పాచకులు కారుల్లో తిరుగుతున్నారని వినికిడి ... మేము గెలిస్తే అధమ పక్షం స్కూటర్లు కొని యిస్తాం!"

సుబ్బారావు నవ్వుకున్నాడు.. నలుగుర్ని చేర్చాడు. మురికినీరు వీధిలో ప్రవహించినందు వలన వచ్చే అనర్థాలు ... ఈగలు, దోమలు చేరటం, బోదకాలు, టి. బి. యింకా వివిధ అంటువ్యాధులు ప్రబలటం గురించి వివరంగా చెప్పాడు. వారందరినీ తీసుకొని మునిసిపాలిటి ఆఫీసుకు వెళ్ళాడు.

చుట్టు పట్ల గ్రామాల నుండి పనులు వెతుక్కుంటూ వచ్చి నగరం చుట్టూ ప్రజలు చేరిన కారణంగా మురికివాడలు పెరుగుతున్నాయనీ, వీటిని బాగు పర్చటానికి తాము శక్తివంచన లేకుండా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నామనీ, నీటి సరఫరా, స్కూలు, వైద్య సౌకర్యాలు వారికి అందుబాటులో ఉన్నాయనీ, సదరు సుబ్బారావు గారి

డిమాండ్లు అన్నీ తీర్చాలంటే ఉన్న నిధులు చాలవని, నిధుల కొరకు పన్నుల భారం పెంచితే నగర ప్రజలలో అలజడి ప్రారంభమవుతుందనీ, గ్రామీణులు తమ ఊరు వదలి నగరములకు వలస రాకుండా సుబ్బారావు లాంటి నాయకులు వారికి అక్కడే జీవనోపాధి పథకాలు చూపించటం మంచిదని ... విన్నవించుకున్నారు. మునిసిపాలిటి వారు.

కాని లాభం లేకపోయింది. ఆఫీసుకు ఎదురుగా ఒక షామియానా వేయాలని ఆదేశించాడు సుబ్బారావు. తలా ఒక పావలా చందా వేసుకొని షామియానా నిలబెట్టి, మిగిలిన డబ్బులతో ఒక దండ కొనుక్కు వచ్చి అతని మెడలో అలంకరించారు. మధ్యాహ్నం రెండు మసాలా దోసెలు, మూడు సార్లు 'టీ', ఒక కూల్‌డ్రింకు, ఒక కొబ్బరిబోండా గిట్టుబాటయాయి సుబ్బారావుకు. సాయంకాలం కాగానే ఎవరి యింటికి వారు వెళ్ళారు.

'రాత్రికి భోజనము చేయాలా వద్దా!' అని ఆలోచిస్తూ నడుస్తున్న సుబ్బారావు ప్రక్కన కారు వచ్చి ఆగి, తలుపు తెరుచుకుంది. "ఎక్కండి సుబ్బారావుగారు!" అన్నదో గొంతు అందులోంచి: తన అదృష్టాన్ని తనే నమ్మలేకపోయాడు. తన జన్మలో కారు ఎక్కటం అదే ప్రథమం. పైగా 'గారూ!' అనే సంబోధన.

"చూడండి సుబ్బారావుగారూ! మా గొడవలతో ముందే సతమతమౌతున్నాము. ఇంకా మీ దుమారం ఎందుకు? ప్రతిపక్షం వారు అవిశ్వాస తీర్మానానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి సమయాల్లో మీలాంటి వారు మాకు సహకరించాలి!" అంటూ ఆ అవ్యక్త వ్యక్తి జేబులో ఒక కవరు దురిమాడు.

కారులోంచి దిగి కవరు తీసి చూచాడు సుబ్బారావు... పది వంద రూపాయిలు నోట్లు. అంటే ఆ రోజు తన సంపాదన ...వెయ్యి రూపాయిలు... తన తెలివికి, అదృష్టానికి మురిసిపోయాడు.

మరురోజు ఉదయం కూడ గూడెంవారు ఎవరూ పనికి పోలేదు. అంతా షామియానా క్రింద కూర్చున్నారు. కడుపు నిండా అల్పాహారం సేవించి వచ్చిన సుబ్బారావు మెడలో పూలహారం ఒకటి పడింది.

రెండు గంటల అనంతరం ఆఫీసులోకి వెళ్ళాడు సుబ్బారావు. అరగంట తర్వాత తిరిగి వచ్చాడు. అందర్ని చేరబిలిచి –"చైర్మన్ గారు నిన్న ఉన్నంత కటువుగా లేరు. వచ్చే వారం కౌన్సిలులో మన విషయం ప్రవేశపెట్టి పని పూర్తి చేస్తామన్నారు. మనం కూడ తెగేదాక లాగ కూడదు. తను పది రోజులన్నాడు కదా! ఒకనెల చూద్దాం! ఈ లోపల పని పూర్తి కాకపోతే అప్పుడు తప్పక భరతం పడదాము... అంటే నిరాహారదీక్షలు, పికెటింగ్ వగయిరాలు!" అన్నాడు.

"అదేదో మాకు తెల్వదు బాబూ! నిన్నటి నుండి పనికి పోకుండ నీయంటబడున్నాం. నువ్వేం చేప్తే అదే సేత్తాం." అన్నారు గూడెంవారు.

"అయితే మనమంతా ఒక పని చేయాలి!మునిసిపాలిటీ వారు మొదలు పెట్టే వరకు వేచి ఉండకుండ మనమంతా శ్రమదానం చేయాలి. అంటే అక్కడున్న మట్టినే సరిచేసి నీరు పోయేలా

చేయాలి!" అన్నాడు సుబ్బారావు.

సరేనంటే సరేనని తలా ఓ పారా పలుగు పుచ్చు-కొని మురుగునీరు పోయే మార్గం చేశారు.

"చూశారా విచిత్రం! మీలో శక్తి, అంటే బలం ఉంది. కాని చైతన్యం లేదు. ఆలోచనా జ్ఞానం శూన్యం. దాన్ని ఆసరాగా తీసుకొని సమాజంలో కొందరు మిమ్మల్ని దోచుకుంటున్నారు. పొద్దు పొడవక ముందే పనిలోకి వెళ్తారు. చీకటి పడ్డాక కాని తిరిగి రారు. కాని మీ జీవన విధానంలో మార్పు లేదు. ఈ పూరి పాకల్లో, ఏ సౌకర్యము లేని అనాగరిక జీవనం సాగిస్తున్నారు. కడుపు నిండ తిండి, ఒంటి నిండ బట్టకు కూడ నోచుకోలేక పోతున్నారు!" ఆవేశంగా పల్కిస్తున్నాడు సుబ్బారావు.


గూడెం వారికి అతను చెప్పేదేమిటో అర్థంకాక ఒకరి ముఖాలొకరు చూచుకున్నారు. అది గమనించిన సుబ్బారావు "నేను చెప్పేది పూర్తిగ అర్థంకావాలంటే మీరు కొంత ఎదగాలి. అప్పటి వరకు నేను మీతోనే అంటే గూడెంలోనే ఉంటాను." అన్నాడు.


గూడెం మధ్యలో ఒకపాక వెలిసింది. దానికి 'చైతన్యశాల' అని పేరు పెట్టాడు సుబ్బారావు. అంతా కలిసి దాన్ని శుభ్రంగ అలికారు. అందులో నాలుగు చాపలు పరిచారు. కొన్ని పత్రికలు, మరికొన్ని ఏవేవో పుస్తకాలు అందులో వెలిశాయి. వాటిల్లో విషయాలు చదివి వారందరికి వివరించటం మొదలు పెట్టాడు- చైతన్యరావు. (సుబ్బారావు చైతన్యరావుగా పేరు మార్చుకున్నాడు.)- హక్కులు-వానిరకాలు, వానిని ఎలా కాపాడుకోవాలి....మున్నగు విషయాల మీద ధారాళంగ ఉపన్యసించేవాడు.

'చైతన్యశాల' నిర్వహణకు 'చైతన్యరావు' బత్తెమునకు కలిసి ప్రతి కుటుంబము వారు నెలకు ఐదు రూపాయల చొప్పున రుసుము చెల్లించ-సాగారు. దానికి 'చైతన్య ఫండు' అని పేరు పెట్టారు.

ఒకరోజు తనకారు డ్రైవరు, టాంకు నుండి పెట్రోలు దొంగిలించినందుకు గట్టిగా మందలించాడు యజమాని. అది తెలిసిన చైతన్యరావు దానిని ఘోర అవమానంగ భావించి 'చైతన్య సేన'ను (గూడెం వారిని) తీసుకొని కారు యజమానిపై విరుచుకు పడ్డాడు-" ఏదైనా నష్టం జరిగిన పక్షంలో కోర్టులో కేసుపెట్టాల గాని, సాటిమానవుడ్ని అవమానించటం హింస, దురహంకారం, దౌర్జన్యం, దోపిడి!" అని ఏదేదో ఉద్ఘాటించాడు. చివరకు యజమాని చేత డ్రైవరుకు క్షమాపణ చెప్పించి గాని వదలలేదు.

క్రమంగా చైతన్యరావు ఖ్యాతి పట్టణ పరిధి దాటి రాష్ట్రంలో నలుదిశల వ్యాపించింది. చైతన్యశాలలో ఫోనుకూడాపెట్టించాడు. ఎక్కడ 'ఏధర్నా' జరిగినా, ఊరేగింపుల్లో జనం కావలన్నా, మీటింగులకు వాలంటీర్లు అవసరమున్నా-చైతన్యరావుకు ఫోను






### డి. ఆర్– రాజంపేట

లెప్రొసీ అంటువ్యాధి కాదా? దీనికి మంచి వైద్యము మరియు పరిశోధన గల కేంద్రములు ఎక్కడ వున్నాయో తెలియజేయండి.

● లెప్రొసీ అంటు రోగమే అయినా, ఈ రోగం "అంటు" కోవటానికి చాలా ఏళ్ళు పడుతుంది. అదిగాకుండా లెప్రొసీతో బాధ పడే వారందరి దగ్గర నుంచి ఈ రోగం ఇతరులకి "అంట"దు. లెప్రొమేటస్ లెప్రొసీ అనే రకంతో బాధపడే వారి వద్ద నుంచి ఈ రోగం వచ్చే అవకాశం ఎక్కువ. అయితే కుష్ఠ రోగులలో ఈ రకం వారి శాతం 15 మాత్రమే! ఈ రోగం ఎలా "అంటేది" ఇంతవరకూ తెలియదు.

మనదేశంలో కుష్ఠురోగ చికిత్సకి లెప్రొసీ కంట్రోలు యూనిట్లు ఉన్నాయి. మీ ప్రాంతంలో కూడా ఒకటి ఉండే ఉంటుంది. చెంగల్పట్టులోని సి. ఎల్. టి. ఆర్. అయి. మొదలయినవి ఈ రోగానికి గాను ఎన్నో పునఃపరిశీలనా, చికిత్సా కార్యక్రమాలను నిర్వహిస్తున్నది.

### ఎం.యస్. యన్– తాడేపల్లిగూడెం

నా వయసు 19 సంవత్సరములు. నాకు అప్పుడప్పుడు గుండెలో నొప్పి వచ్చుచున్నది. గుండె వేగంగా కొట్టుకుంటుంది. డాక్టర్ వద్దకు వెడితే అన్ని పరీక్షలు చేసి, ఇ. సి. జి. తీసి గుండెకు ఎటువంటి జబ్బు లేదని చెప్పారు. నాకు ఈమధ్య సైకిల్ స్పీడుగా తొక్కుతుంటే ఆయాసము వస్తుంది. ఈ విషయం డాక్టరుగారికి చెప్తే గుండె నీరసముగా వుండటం వలన వస్తున్నదని అన్నారు.

● ఆహారం క్రమబద్ధంగా తీసుకుంటూ, దానికి తగిన వ్యాయామంచెయ్యటం వల్ల ఇటువంటి లక్షణాలు రాకుండా చూసుకోవచ్చును. గుండె నీరసపడి పోవటం అంటూ ప్రత్యేకంగా ఏమీ లేదు. హృద్రోగాలు ఏవీ లేవని నిర్ధారించుకొంటే చాలు.

### ఎ. వి. బి. ఆర్– కాకినాడ

మా బంధువుల అమ్మాయి వయసు 17 సంవత్సరములు. ఆమె విపరీతమైన అరికాళ్ళ మంటతో బాధపడుతున్నది. ఎన్ని ఎక్స్‌రేలు తీయించి మందులు వాడినా లాభము లేకపోయింది.

● అరికాళ్ళ మంటకి కారణాలు ఎక్స్‌రే తీస్తే కనబడవు!

రక్తంలోని గ్లూకోజు ప్రమాణం ఎంత ఉన్నదీ, మూత్రంలో గ్లూకోజు ఉన్నది లేనిది పరీక్షింప చేసుకోవాలి. వీటి వల్ల మధుమేహం ఉన్నది లేనిది తెలుస్తుంది. ఉంటే దానికి తగిన చికిత్స వైద్యులు పర్యవేక్షణలో జరగాలి.

విటమిన్ "బి- కాంప్లెక్స్" అందులోనూ ముఖ్యంగా విటమిన్ బి, లోపం వల్ల అరికాళ్ళ మంటలు వచ్చే అవకాశం ఉంటుంది.

కొందరికి మాత్రం ఏ కారణమూ లేకుండానే మానసిక బలహీనత వల్ల కూడా ఇలా "మంటలు" రావచ్చును.

### ఎస్. యమ్. బి– గుంటూరు

నా వయస్సు 46 సంవత్సరములు. నేను 12 సంవత్సరముల క్రితం ఆపరేషన్ చేయించుకున్నాను. అప్పటి నుంచి ఒళ్ళంతా నొప్పులతో బాధపడుతున్నాను. చాలమంది డాక్టర్ల దగ్గర మందులు తీసుకున్నాను కానీ తగ్గలేదు.

● ఇలా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వారు మానసిక బలహీనత వల్ల, తర్వాత వచ్చిన రోగాలన్నీ అందువల్లే వచ్చినట్లు అనుకోవటం జరుగుతున్నది. ఇది అపోహ మాత్రమే! ఆపరేషన్‌కి ఈ నెప్పులకి సంబంధం లేదు. వైద్యుల చేత పరీక్షింప చేసుకొని తగిన మందులు వాడండి.

### డి. వి. ఆర్– ఖుర్దారోడ్

నాకు నోరు, కాళ్ళు, చేతులు వంకర అయిపోయినవి. వాటి కోసం చాలా మందులు వాడాను. కానీ తగ్గలేదు. ఆ జబ్బు ఏమిటో, నివారణ ఏమిటో వ్రాయవలెను.

● దీనిని హెమిప్లీజియా అని అంటారు. మీరు కుడి చేతివాటం ఉన్న వారు గనుక ఎడమవైపు మెదడులో రక్త సరఫరా కుంటుపడినప్పుడు ఇలా చేతులు, కాళ్ళు స్వాధీనం తప్పటం, మాటపడిపోయి నోరు ఒక వైపుకి వంకర పోవటం జరుగుతుంది.

ఇలా జరిగిన వెనువెంటనే ఆస్పత్రులలో చికిత్స చేయించుకొంటే చాలా మటుకు ఈ లక్షణాలు తగ్గే అవకాశం ఉంటుంది.

శరీర వ్యాయామం చేయటం వల్ల పరిస్థితి మెరుగవుతుంది. □

వచ్చేది. అంతే చైతన్యసేన విరుచుకు పడేది. అందరికి ఏదో కొంత 'కూలి' గిట్టుబాటయేది. దీని వలన కొందరు తమ వృత్తులు కూడ మానివేసి, 'ఎప్పుడు ఎక్కడ తమకు డిమాండ్ వస్తుందా!' అని చూడసాగారు. గూడెంపేరు 'చైతన్యపురి' అని మార్చారు.

మూడు సంవత్సరాలు గడిచాయి. ఆ పట్టణ ముఖ్యకూడలిలో వేయి గజాల స్థలంలో మూడంతస్తుల భవనం లేచింది. ఆ భవనం ఎంత డబ్బు మింగిందో దాని యజమాని చైతన్యరావుకు, దగ్గరుండి కట్టించిన ఇంజినీరుకు మాత్రమే తెలుసు.

ప్లాను గీయటం నుండి భవన నిర్మాణం వరకు చక్కగా తీర్చిదిద్దిన ఇంజినీరును అభినందించాడు

## కాళ్ళక్రింద నిచ్చెనలు

చైతన్యరావు.

"మీరేమీ అనుకొనకపోతే ఓ మాట అడగమంటారా!" అన్నాడు ఇంజినీరు.

"ఒక్కటేమిటి! వెయ్యి అడగండి, చెబుతాను!" అన్నాడు చైతన్యరావు నవ్వుతూ.

"ఈ కట్టెయిల్లు గూడెంలో, అందే 'చైతన్యపురి'లో కట్టిఉంటే మీ కార్యక్రమాలకు బావుండేది." అన్నాడు ఇంజినీరు.

"ఆ! ఆ! అర్థమయింది ఆపండి!" అని మధ్యలోనే అందుకొని, అటూ యిటూ చూచి " చూడండి ఇంజినీరుగారు! మానవుడన్న తర్వాత బ్రతుకు తెరువు తప్పదు.... ఈ గూడేల వారిని మహా మహా నాయకులే మార్చలేక పోయారు.... ఇక నాస్థాయి ఎంత? నిజం చెప్పాలంటే సూర్యుడు వెన్నెలను, చంద్రుడు ఎండను కురిపించ వచ్చునేమో కాని, ఈ అట్టడుగు సమాజాన్ని మాత్రం మార్చలేము.... అయితే వారిని ఉపయోగించుకోవటం చేతకావాలి. వారి అజ్ఞానాన్ని ఆసరాగా తీసుకొని, నాబోటి వాళ్ళు బాగుపడవచ్చు!

వాళ్ళు ఎదగరు.... ఎదగకూడదు కూడ! మనం నిచ్చెన మీద ఒక్కోమెట్టు ఎక్కి పైకి పోవాలి కాని, నిచ్చెనపై జాలి, మమకారం చూపెట్టరాదు. అయితే అప్పుడప్పుడూ అది బలంగ ఉందో లేదో , మనలను మోయగలదా! అనే విషయాలు గమనించాలి! గూడెం జనంకూడ అంతే! మనకాళ్ళక్రింద నిచ్చెనలు! అందుకే వారికి దూరంగ యిల్లు కట్టుకున్నాను. మెల్లగ సమయం చూచి మకాం మారుస్తాను!" గొంతు తగ్గించి చెప్పాడు చైతన్యరావు. □